25.2.1994 శుక్రవారం, 14 పేజీలు, సంపుటి: 65. సంచిక: 8. విడిప్రతి: రు. 2.00 లు

# జమీన్‌రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి,

శుభాకాంక్షలు
27.2.94 తేది ఉదయం8.30 గంటలకు పొగతోటలో
డాక్టర్ యం.ఎస్. రెడ్డి, M.D. (Dermatology) గారిచే
ప్రారంభింపబడుచున్న
యం.ఎస్. రెడ్డి స్కిన్ హాస్పిటల్‌కు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
డి. కన్నయ్య, సాయిబాబా కాంప్లెక్స్, నెల్లూరు. ఫోన్: 26712.

టిక్కెట్ల పంపకం భాన్ను తను తీసుకొని...


# పివి పెద్ద దెబ్బకొట్టాడు!

వచ్చే శాసనసభ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక పగ్గాలను నేరుగా అధిష్టానం చేజిక్కించుకోవడంతో ఏలూరు, సూర్యాపేట సదస్సుల విజయంతో ఊగిపోతున్న ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి స్పీడుకు బ్రేకు పడినట్లయింది. ఏలూరు, సూర్యాపేట సదస్సుల తర్వాత ముఖ్యమంత్రి, ఆయన అనుచరుల వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్లు కనబడింది. సదస్సుల ముందు వరకు ఉదాసీనంగా కనిపించిన వీరు ఆ తర్వాత అధికారం తిరిగి 'తమ హస్తగతం' అవుతుందని, కోట్లవారు తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్న ధీమాతో వుండినారు. ఎన్టీఆర్ తెలుగుదేశం అభ్యర్థుల తొలిజాబితా ప్రకటించిన తర్వాత ముఖ్యమంత్రి తన ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుగా అభ్యర్థులను ప్రకటించే విషయమై తర్జన భర్జన పడ్డారు. ఎన్టీఆర్ స్టైల్‌లో ఎన్నికలకు చాలాముందు అభ్యర్థుల్ని ప్రకటించడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు.

> ముఖ్యమంత్రి ముఖం మాడి పోయి వుంది!

ఎన్నికలు మరో తొమ్మిది నెలలున్నాయి కాబట్టి ఈలోగా "తమ కనుకూలమైన" అభ్యర్థుల్ని ఎంపిక చేసుకొని సిద్ధంగా వుండాలని ముఖ్యమంత్రి యోచన కూడా చేశారట. ప్రస్తుతం వున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో తమ ప్రత్యర్థి వర్గాల వారే ఎక్కువగా వున్నందున సుమారు వంద కొత్త ముఖాలనైనా ఎంపిక చేసుకోవాలని కోట్లవారు తలపోశారు. ఎన్నికైన ఎమ్మెల్యేల్లో మెజారిటీ తన పక్షంలో వున్నట్లయితే తిరిగి ముఖ్యమంత్రి పదవికి ఢోకా వుండదనేది కోట్ల వారి అభిప్రాయం కావచ్చు. కోట్ల వర్గీయులు కూడా ఇదే అభిప్రాయాన్ని సమర్థించారట. ఇంకేముంది, ముఖ్యమంత్రి వేగులవారిని రంగంలోకి దించి ప్రస్తుత ఎమ్మెల్యేల విజయావకాశాలతో పాటు కొత్త ముఖాల అన్వేషణకు ఆదేశించారు. ఈ ముచ్చట మొదలై మూడ్రోజులు అధిష్టానం చేపట్టనున్నట్లు పార్టీ కాకముందే అభ్యర్థుల ఎంపికను నేరుగా

కొరవ 8 పేజీలో





3 వ సంవత్సరంలో అడుగిడుతున్న




మురళీకృష్ణ 70
A/c రెస్టారెంట్
మద్రాసు బస్టాండ్ సెంటర్, నెల్లూరు.

ఆదరించిన వారందరికీ



మురళీకృష్ణ 70 గ్రూప్

మురళీకృష్ణ గోపాలయ్య

## ఉద్యోగుల బ్లాక్ మెయిల్‌ను ఇంత కాలం సహించడమే అధికారుల తప్పిదం!

# ప్రజల మద్దతు జాయింట్ కలెక్టర్‌కే వుంది!

జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్రకు, కొందరు రెవిన్యూ, సివిల్ సప్లయిస్ ఉద్యోగులకు మధ్య చెలరేగిన వివాదం చిలికి చిలికి గాలి వానైంది. ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిరవధికంగా ధర్నా కొనసాగిస్తున్నారు. కలెక్టరేట్‌లో అటెండెన్స్ తగ్గిపోయింది. జిల్లాలోని చాలా రెవిన్యూ కార్యాలయాలలో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. సివిల్ సప్లయిస్ గోడౌన్ల నుంచి చౌకడిపోలకు సరకులు వెళ్లడం లేదు.

అర్థం కాని విషయమల్లా ఈ ఆందోళన ఎందుకు జరుగుతున్నదన్నదే. బయట నుంచి చూసే మనలాంటోళ్లకే కాదు, లోపులుండి ధర్నా శిబిరంలో కూర్చున్న వారికి కూడా అర్థం కావడం లేదు. యూనియన్ నాయకుల ఒత్తిడి వల్ల అర్ధ మనసుతో కొందరు ఉద్యోగులు వారి ననుసరిస్తుంటే, అధిక భాగం నాయకులదే తప్పని ఆందోళనకు దూరంగా వుంటున్నారు.

ఈ రభసనంతటినీ ప్రారంభించింది జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇందుకూరు పేట ఎమ్మార్వో శ్రీ జె. రాధాకృష్ణమూర్తి. ఆయన ఉద్యోగం ఇందుకూరు పేట, కాపురం నెల్లూరు. ఎమ్మార్వో అంటే మెజిస్టీరియల్ పవర్స్ కలిగిన అధికారి. మండలంలో ఎప్పుడేమి జరిగినా బాధ్యత వహించవలసిన వాడు. పైగా రెవిన్యూ శాఖ అంటే నిత్యం ప్రజలతో ప్రమేయం వుండేది. అర్జీలివ్వడానికే రోజుకు పాతిక మంది వస్తుంటారు. అటువంటి బాధ్యత కలిగిన అధికారి పరాయి వూరిలో కాపురం పెట్టి, బస్ టైం ప్రకారం డ్యూటీ చేస్తే కుదురుతుందా? అందుకే హెడ్ క్వార్టర్స్‌లో కాపురం వుండని అందరు ఎమ్మార్వోలతో పాటు ఆయనకూ జిసి హెచ్‌ఆర్ఏ రద్దు చేశారు.

ఉద్యోగుల సంఘం నాయకుడైన తనను అవమాన పరిచారని కినుకతో రాధాకృష్ణమూర్తి ఈ ఆందోళనను ప్రేరేపించి నట్లున్నారు. నిజానికిది ఆందోళన కాదు - నూటికి నూరు శాతం బ్లాక్ మెయిల్. సివిల్ సప్లయిస్, సర్వే విభాగాలకు చెందిన కొందరు అవినీతి పరులు, విధి నిర్వహణ పట్ల శ్రద్ధలేని వారు జాయింట్ కలెక్టర్ ఆగ్రహానికి గురైన కారణంతో, ఈ ఆందోళనను ఒక కవచంగా వాడుకోదలచి నట్లున్నారు. గోడౌన్ల నుంచి బియ్యం అమ్మేసే వారి పైన, తమ బదులు కిరాయి మనుషులను పనిలో పెట్టి స్వంత వ్యాపారాలు చేసుకుంటూ జీతాలు తీసుకునే వారి పైన చర్య తీసుకోవడం తప్పని ఉద్యోగ సంఘాల నాయకులు భావిస్తే, అటువంటి వారి పై చర్య తీసుకున్నందుకు ధర్నాలు చేస్తే ప్రజలు నవ్వరా? ఈసడించరా?

ఎవరెంత చెప్పినా జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర నిజాయితీ పరుడు. ఆ విషయంలో ఆయన్నెవరూ వేలెత్తి చూపలేరు. అయితే కొంచెం తొందర పాటు స్వభావి. తప్పు కళ్లబడితే వూరకుండ లేదు. రెవిన్యూ, సివిల్ సప్లయిస్ విభాగాలలో అవినీతి అన్నది ఉద్యోగ నిర్వహణలో తర్భాగం. ఎందరధికార్లు ఎంత దడబడలు సృష్టించినా చేతివాటం మానుకోవడం ఉద్యోగుల తరం కాదు. అదొక వివ్యసనం. ఈ విషయంలోనే జాయింట్ కలెక్టర్‌కు, ఉద్యోగులకు వివాదాలు తలెత్తు తున్నాయి. అంత మాత్రం చేత అవినీతి పరులను రక్షించమని డిమాండ్ చేస్తూ వీధుల



కెక్కాలా? ధర్నాలు, ప్రదర్శనలతో అధికారులను బెదరించి లొంగ దీయజూడడం సమంజసమా?

ఈ వివక్షణ ప్రజలకు అర్థం కాబట్టే జాయింట్ కలెక్టర్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు; మద్దతిస్తున్నారు. ఉద్యోగులలోనే అధిక సంఖ్యాకులు నైతిక మద్దతు ప్రకటిస్తున్నారు. ఇందుకూరు పేట సర్పంచ్‌లు దీనికంతటికీ మూలకారకుడైన తమ ఎమ్మార్వో లంచాల భాగోతం పై ప్రకటన చేశారు. మనుబోలు మండల వివిఒలు జిసి చేసిందే రైటని ప్రకటించారు. ఇంకా ఎన్నో ఉద్యోగ సంఘాల నుంచి ఇటువంటి ప్రకటనలు వస్తున్నాయి.

అసలు కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఈ బ్లాక్ మెయిల్‌ను ఇంతకాలం సహించడమే పెద్ద తప్పిదం. మొదట్లోనే కఠిన చర్యలు తీసుకొని వుంటే ఇంత దూరం వచ్చేది కాదు.

ఈ సందర్భంగా ఇంకొక విషయమూ గమనార్హం. ఇతర శాఖలతో పోలిస్తే రెవిన్యూలో అవినీతి తక్కువ. రేట్లు పెట్టి ఫైళ్లు విక్రయించే కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్, రిజిష్ట్రేషన్ వంటి విభాగాలతో పోలిస్తే రెవిన్యూ వారు నిజాయితీ పరుల క్రిందే లెక్క. పై పెచ్చు వారిది గాడిద చాకిరీ. విఐపిల కాఫీ కప్పులు కడిగే దగ్గర నుంచి, మొల మీద గోచీ లేని వాడి కళ్ల నీళ్లు తుడిచేవరకు రెవిన్యూ ఉద్యోగులదే బాధ్యత. పోలీసు, రెవిన్యూ శాఖలలో పనిచేసే క్రింది స్థాయి సిబ్బంది పట్ల ఉన్నతాధికార్లు కొంచెం సానుభూతితో వ్యవహరించడం అవసరం.

జిల్లా వున్నతాధికారులూ నిజాయితీగా వుండడంతో పాటు, అట్లా వున్నట్లు కన్పడాలి. సంపన్నుల ఇళ్లకు, వారి వినోద కాలక్షేపాలకు తరచు హాజరు కావడం, వారికి విశేష ప్రాధాన్యత ఇవ్వడం ఉద్యోగుల దృష్టిలో లేని పోని అనుమానాలకు ఆస్కారం కల్పిస్తుంది. అందులో తప్పులేక పోవచ్చు. కాని, చూసే వారిలో ఈర్ష్యా సూయలకు ఆస్కారం కల్పిస్తుంది. హైదరాబాదు వంటి నగరాలలో ఇటువంటి రాకపోకలకు ప్రత్యేకత లేదు కాని, నెల్లూరు వంటి చిన్న టౌన్‌లలో కీలక వ్యక్తుల పై అందరి కళ్లూ వుంటాయన్నది మరువ కూడదు.




కవిత్రయ జయంతి సన్మానాలు స్వీకరిస్తున్న డాక్టర్ మెహర్‌మణి, ప్రొఫెసర్ టివి సుబ్బారావు, ఆర్వీఎస్ సుందరం, సన్మాన మందపేస్తున్న తెలవాడ గోపాలరెడ్డి, వర్తమాన సమాజం బివి నరసింహాలు, గోసు కొండ వెంకట సుబ్బయ్య


**జమీన్‌రైతు**
సంవత్సర చందా రు 100/-
6 నెలలకు- రు.50/-

**నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘం**
కందుకూరు

**గొప్ప తగ్గింపు 30%**

మహాశివరాత్రి, రంజాన్, ఉగాది పండుగల సందర్భముగా ఖాదీ వస్త్రముల పై రూ. 1 టికి 30% 24.2.93 నుండి 31.3.94 తేది వరకు రిబేటు ఇవ్వబడును.
గమనిక: నెల్లూరు టవున్‌లో గవర్నమెంటు వారి ఖాదీ బాండారు ఇది ఒక్కటేనని గమనించ గోరుతున్నాము.

మేనేజరు
**ఖాదీ భాండారు**
కాపువీధి,
అలంకార్ లాడ్జి ఎదురుగా
నెల్లూరు - 1.



# సోషలిస్టుకు క్యాపిటలిస్టుల సన్మానాడంబరం!

## రఘునాథరెడ్డి గారి జిల్లా పర్యటన



## సన్మానాడంబరం (6 వ పేజీ తరువాయి)

## జనవాణి



## ఎస్.పి. గారూ?

## టౌన్‌లో లిమిటెడ్ స్టాప్ సర్వీసులు నడపాలి!

## మతం - రాజకీయం

M.V.O.P. 211/93


వస్త్ర రంగంలో ప్రఖ్యాతి గాంచిన మోహిని స్టోర్స్ అడుగిడుతోంది నేడు నిర్మాణ రంగంలోకి

*Invitation*

We request your gracious presence on the ocassion of

Bhoomi Pooja



On 28.2.1994
Monday between
9.00 A.M. - 10.00 A.M.
at Vasavi Nagar,
Balaji Nagar,
NELLORE



స్వామిదాస్ కాన్వెంట్ ఎదురుగా (వాసవి నగర్) బాలాజీనగర్,

FEATURES

- 12 Apartments
- 900 Sq.Ft.
- Common Recreation Hall
- Balcony
- Two Bed Room
- Lift
- Car Park and
- All Modern Amenities

అదే నాణ్యత... అదే విశ్వసనీయత...

నెల్లూరు పట్టణ ప్రధాన కూడలికి
అతి దగ్గరలో అత్యంత ప్రశాంత
వాతావరణంలో అపార్ట్‌మెంట్స్
అంటే ఇలా ఉండాలి అని
మీరు అచ్చెరు చెందేలా
మద్రాసుకు చెందిన
ప్రముఖ ఆర్కిటెక్ట్స్ నేతృత్వంలో
వాస్తుశాస్త్రానుసరించి
28 ఫిబ్రవరి - 94 న ప్రారంభించనున్న

**CAVALCADE**

*(A gracious way of Living)*

మీ అభిరుచికి పట్టేంది దర్పణం
అని మా నమ్మకం
మరి వివరాలకు

సంగం బిల్డర్స్ (ప్రై) లిమిటెడ్
C/o. మోహిని స్టోర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 29662.

B.R. Ads., Ph: 24851

# నెల్లూరు ముచ్చట్లు

విలక్షణుడు

## జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి ఈరోజ (15తేది) మధ్యాహ్నం తిరుపతి మీదుగా వాకాడు వస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు నెల్లూరు. రేపు(26 తేది) ఉదయం మద్రాసు మీదుగా హైదరాబాదు. 28 తేది ఢిల్లీ. దక్షిణాది రాష్ట్రాల శాసన సభల ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయానికి అనుసరించ వలసిన విధాన రూప కల్పన బాధ్యత ప్రధాని శ్రీ పివి జనార్దనరెడ్డిపై పెట్టారు. 2,3 తేదులలో ఆ నివేదిక సిద్ధం చేసి, వర్కింగ్ కమిటీకి సమర్పిస్తారు.

## పెంచలయ్య

ఇళ్లమంత్రి శ్రీ పసల పెంచలయ్య ఈరోజ నాయుడుపేట వచ్చారు. రాత్రికి నెల్లూరు. రేపు (26తేది) హైదరాబాదు రైలెక్కుతారు.

## జాయింట్ కలెక్టర్‌పై ఆందోళన ముగిసింది

జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష చంద్ర తమ అవినీతి కార్యకలాపాలకు అడ్డు తగులు తున్నందుకు నిరసనగా రెవిన్యూ సివిల్ సప్లయిస్, సర్వే ఉద్యోగులు వారం రోజుల నుంచి చేస్తున్న ఆందోళన 23 తేది రాత్రి ముగిసింది. హైదరాబాదు నుంచి వచ్చిన ఉద్యోగ నాయకులు కలెక్టర్‌ను కలిసి, రాజీ చర్చలు జరిపి, ధర్నా విరమించారు. ఉద్యోగుల కోరికలు వేటినీ కలెక్టర్ అంగీకరించలేదు. పైపెచ్చు ఉద్యమ నాయకుడు శ్రీ రాధాకృష్ణ మూర్తిని ఇందుకూరుపేట నుంచి బదలీ చేశారు. సస్పెండైన ఉద్యోగులెవరినీ తిరిగి నియమించ లేదు. ఒక విధంగా ఉద్యోగులు బెదరుతుగా కలెక్టర్‌కు లొంగిపోయి నట్లే భావించాలి.

బ్లాక్‌మెయిల్ బెదరింపులకు లొంగకుండా నిబ్బరంగా వ్యవహరించిన కలెక్టర్ అభినందనీయుడు.

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు, తిప్పరాజువారి వీధి, కలవకూరు వారి సందులో 25 అంకణముల స్థలములో 17 అంకణముల కట్టుబడి, 10 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును. వివరములకు

రాజా, M.I.G.H.-17
Housing Board Colony,
A.K.Nagar,
Nellore - 524 004.

## సిఐల బదలీ

నెల్లూరు టౌన్ సిఐ శ్రీ సి.హెచ్. వెంకట రెడ్డిని స్పెషల్ బ్రాంచికి, స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్ శ్రీ రమణరావును పొదలకూరుకు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీ వీరారెడ్డిని టౌన్‌కు బదలీ చేశారు.

వెంకటరెడ్డి గారు నోట్లో నాలుక లేని మృదు స్వభావి అయినా, నిప్పువంటి నిజాయితీ పరుడు. పోలీసు శాఖలో అటువంటి అధికారులు అరుదుగా వుంటారు. రమణరావు సమర్థుడు, సంస్కారి. ఆయన్ను మరింత ప్రయోజనకరంగా వాడుకొనేందుకు డిఐజి ఆలోచన చేయడం మంచిదేమో! వీరారెడ్డి టౌన్‌కు పాతకాపు, లౌక్యం తెలిసిన వ్యక్తి.

## ఎసిబి డిఎస్‌పి

నెల్లూరు అవినీతి నిరోధక శాఖ డిఎస్‌పి శ్రీ ఎఆర్‌కె రాజాను కర్నూలు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు బదలీ చేశారు. ఆయన స్థానంలో కర్నూలు ఎసిబి నుంచి ఇ. దామోదర్‌ను నియమించారు. రాజా గారు తెలుగు గంగ దానిమ్మ చెట్ల ద్వారా జిల్లా అంతటికీ తెలిసిన వ్యక్తి. దానిమ్మ సంపదను రొయ్యల పెంపకంద్వారా రెట్టింపు చేసుకొని వెళ్తున్నారు. సౌమ్యుడు, మృదుభాషి. ఆయనున్నంత కాలం ఎసిబి భయం లేకుండా గడిపారు జిల్లా ప్రభుత్వోద్యోగులు, అధికారులు!

## విజయమహల్ బ్రిడ్జి

విజయ మహల్ బ్రిడ్జి కోసం సిపిఎం చేస్తున్న ధర్నా కొనసాగుతూనే వుంది. ఒకేట్రాక్ పైన ఒకేసారి దగ్గర దగ్గరగా రెండు అండర్ బ్రిడ్జి పనులు చేపట్టడం ప్రమాదకరమైనా, ఈ ఉద్యమం వత్తిడి వల్ల నెలరోజుల లోపల రెండర్లు పిలవడానికి అంగీకరించారు రైల్వే జిఎం. ఎమ్మెల్యే శ్రీ శేఖరెడ్డి ఈ విషయమై రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒమ్మిన సుబ్రహ్మణ్యం గారు టెలిఫోన్‌లో తరచు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## షటిల్ పోటీలు

ముత్తుకూరు రోడ్డు కృషినగర్‌లో మార్చి 8 నుంచి 10 తేది వరకు షటిల్ పోటీలు జరుగుతాయి. మార్నింగ్ గన్స్ అసోసియేషన్ నిర్వహించే ఈ పోటీలలో సర్వేపల్లి నియోజక వర్గం, పొదలకూరు మండలాల వారు పాల్గొనవచ్చు. నగదు బహుమతు లుంటాయి. వివరాలకు శ్రీ పివిఎస్ విద్యాకరరెడ్డి, కృషినగర్, గుండ్లపాళెం పోస్టు, నెల్లూరు- 524 002 అనే చిరునామాలో సంప్రదించండి.

## వసంతకుమార్ రెడ్డి నిరాహార దీక్ష

ప్రధాని శ్రీ పివి అంతఃపుర వాసి, రెండున్నరేళ్ల ఢిల్లీ మకాంలో కూడా హార్దిక బాంధవ్యాలు తప్ప, ఆర్థిక బ్యాలెన్సులు పెంచుకోలేక పోయిన నిరుత్సాహి, రాజకీయంగా తాను ఎక్కాల్సిన రైలు, స్టేషన్‌కు వెళ్లిన ప్రతిసారీ జీవిత కాలం లేటు అనే బోర్డు కన్పడడంతో వెనుదిగిరి వచ్చేస్తున్న పెళ్లకూరు వసంత్ కుమార్ రెడ్డి ఉన్నట్లుండి 20 తేది ఉదయం గాంధీ బొమ్మ దగ్గర రైతుల సమస్యల సాధన కోసం నిరాహార దీక్షను పూనుకున్నాడు. ధాన్యానికి స్వేచ్ఛా మార్కెట్ కల్పించాలన్నది వసంత్ డిమాండ్.

కొరవ 8 పేజీలో

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు టౌన్, బాలాజీనగర్, లక్ష్మీనగర్, డోర్ నెం. 22II /1603 గల 40 అంకణాల స్థలం, అందులోని 16 అంకణాల 3 బెడ్రూమ్స్ గల బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి

పులిం రత్నాకరరెడ్డి - కౌన్సిలర్
యడ్లవారి వీధి, నెల్లూరు. ఫోన్: 27700




**ఆలశ్యం చేసి ఆశాభంగం చెందకండి**

**బడ్జెట్‌లో గా మీ నిర్ణయం**

మీకు, మీ కుటుంబానికెంతో సంతృప్తినిస్తుంది అందం, ఆకర్షణీయం, సౌకర్యాలతో మీ బడ్జెట్‌కు అనువైన అపార్ట్‌మెంట్‌ను మీ స్వంతం చేసుకోండి.

స్వయంగా వచ్చి ఆ లాభదాయక విధానమేమిటో తెలుసుకోండి!



**విజయసాయి అపార్ట్‌మెంట్స్**

15/981, వెంకట్రామపురం, నెల్లూరు.

మినీ బైపాస్ రోడ్డు ఆనుకొని, గృహప్రవేశానికి త్వరత్వరగా రెడీ అవుతున్నాయి

**సౌకర్యాలెన్నో**

- 830 నుంచి 935 చ.అ. విశాలమైనవి
- నిర్మాణంలో నాణ్యతకు తిరుగులేదు!
- బ్యాంకుల నుంచి హోం లోన్ సదుపాయం
- రెండు బెడ్‌రూముల ఫ్లాట్స్!

**సుఖాలూ అన్నీ!**

- చెప్పిన సమయానికి ఇల్లు స్వాధీనం
- లిఫ్ట్, పుష్కలంగా నీరు, మంచి గాలి
- వాస్తు ప్రకారం ఇల్లు అమరిక
- పార్కింగ్ స్థలం, భూకంపాల నుంచి రక్షణ.

ప్లానింగ్, సూపర్‌విజన్

శ్రీ భారత్ బిల్డర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 29363

వివరాలకు సంప్రదించండి

శ్రీ విజయసాయి కన్‌స్ట్రక్షన్స్
సాయిబాబా కాంప్లెక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు -1.
ఫోన్: 26712

# అభిమానులను నమ్మి అన్యాయమై పోయాను!

## రోజా ఆవేదన

"సమరం" చిత్రం అపజయానికి కారణం తన అభిమానులే అని రోజా వ్యాకులత చెందుతూంది. "వీళ్ళ కోర్కె తీర్చడానికి ఎక్కడెక్కడ్నుంచో కోట్లు తెచ్చి, గంగలో కలిపాను. సినిమా తారలందరిలోకి ఎంతో అందంగా ఉన్న నాకు 'కర్తవ్యం' లో విజయశాంతి పాత్రవంటిది చేయమని అభిమానుల దగ్గర్నుంచి ఎన్ని ఉత్తరాలొచ్చాయో! అంతే కాదు; ఎక్కడైనా ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్ళినప్పుడు చూడవచ్చే ప్రజలలో కొందరు మహిళలు కూడా నన్ను హీరోయిన్‌కు ప్రాధాన్యతగల చిత్రం చేయమని ఎంతగా కోరారో? వీళ్ళందరి కోర్కెలూ తీర్చడానికి నేను తీసిన 'సమరం' గతి ఏమైంది? ఈ సలహాలిచ్చిన వాళ్ళందరూ ఏమయ్యారు? వీళ్లలో కనీసం సగం మందైనా చూస్తే, నా చిత్రం ఇంతగా అపజయం పొందేదా? ప్రేక్షకులను ఆకర్షించడానికి పట్టు చీరలు, బంగారు నగలు కానుకలుగా ఇస్తానని నేను ప్రకటించే సరికే కొన్ని కేంద్రాలలో పిక్చర్‌ను తీసేశారట. హాయిగా నేను ఏ ప్రేమ కథనో తక్కువ ఖర్చుతో తీసివుంటే బాగుండేది," అని వాపోతున్నదామె. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం?

### సుమన్ పత్రిక!

"చిరంజీవి" పేరుమీద దర్శక నిర్మాత విజయబాపినీడు ఒక పత్రికను వెలువరిస్తున్న విషయం తెలిసిందే. రోజా" సూపర్‌హిట్" అనే పత్రికను వెలువరించ బోతున్న

కొరవ 12 పేజీలో

# కాలేజి అమ్మాయిలు సెక్సీ డ్రస్సులు వేయడం లేదా?

## సిల్క్‌స్మిత ఆక్రోశం

" నేడు దేశం ఎంత అధ్వాన్న స్థితిలో ఉంది! బియ్యం, గోధుమలు, గ్యాస్ ధరలు పెరిగాయి. అవేవీ పట్టించుకోకుండా ఈ మహిళలకు నేనే దొరికానా? తోటి మహిళ మీద ఇంత అక్కసు ఎందుకో?" అని బాధ పడింది సిల్క్‌స్మిత. కాకినాడలో ఓ అనాధ శరణాలయ సహాయార్థం ఈమె బృందం నృత్యం ఫిబ్రవరి 14 న ఏర్పాటు చేయబడింది. టిక్కెట్లు విపరీతంగా అమ్ముడు పోయాయట. కాని, నృత్య ప్రదర్శన జరగరాదంటూ అక్కడి మహిళా సమాజాల వారు తీవ్రంగా నిరసన తెలిపారట. అంతేకాదు, చివరికి ప్రదర్శన రద్దయ్యేలా చూశారట. నా అభిమానులెందరికి నిరాశ కల్గి ఉంటుంది? నేను సినిమాలలో చేసే నృత్యం వేరు. దర్శక నిర్మాతలు చెప్పినట్లు చేయక తప్పదు. కాని, పబ్లిక్‌లో అటువంటి ప్రదర్శనలిస్తానా ? మన దేశంలో ఎన్నో కేంద్రాలలో పలు నృత్య ప్రదర్శనలిచ్చి, డబ్బు సేకరించి సత్కార్యాలకు ఇచ్చాను. మహారాష్ట్రలోనే పాతిక ప్రోగ్రాములకు పైగా ఇచ్చాను. ఒక చోట పోలీసు శాఖ ఉద్యోగుల సంక్షేమ నిధికి విరాళం సేకరించి ఇచ్చాను. ఈ మహిళలు అసలు చూడకుండా నా నృత్య ప్రదర్శన రద్దు చేయాలని ఘోష పెట్టడమేమిటి? ఇలా నా నృత్య ప్రదర్శన రద్దవడం ఇదే తొలిసారి. కొంత మంది కాలేజీ అమ్మాయిలు దుస్తులు ధరించడంలో సినిమా సెక్సీ డాన్సర్‌లతో పోటీ పడుతున్నారు. కాదని ఎవర్నయినా నిరూపించమనండి? నిజం చెప్తే నిష్టూరంగా వుంటుంది. అందామె.

### బాలసుబ్రహ్మణ్యం నేత్రదానం

ఫిబ్రవరి 13న మద్రాసు బీచ్‌లో నేత్రదాన ప్రచార సభ జరిగింది. ఆ సందర్భంలో ప్రసంగించిన గాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం తన కళ్లను దానం చేస్తున్నట్లు వేదిక మీదే ప్రకటించాడు.



అన్న చిత్రంలో డా. రాజశేఖర్, రోజా

# నా కోసం దర్శకుడు సినిమా తీశాడా?

## మధుబాల పిడివాదం

" రోజా, జెంటిల్‌మన్" చిత్రాలలో నటించిన మధుబాలకు, ఇప్పుడు నాలుగు హిందీ చిత్రాలు, తమిళచిత్రం, ఒక మలయాళ చిత్రం, ఒక తెలుగు చిత్రం కైవశమైనాయి. ఈమె మేనత్త హేమమాలిని రూపొందించే టి.వి. సీరియల్‌లోనూ నటిస్తోంది. " మీరు నేడీ స్థితికి రావడానికి కారకుడు మిమ్మల్ని వెండితెరకు పరిచయం చేసిన మణిరత్నం. ఆయనకు కృతజ్ఞత చెప్పుకోవడం మీధర్మం." "అని ఒకరంటే "ఎందుకు చెప్పుకోవాలి? ఆయన ఆ చిత్రాన్ని అద్భుతంగా తీశాడు. అది హిట్ అయింది. కాని, నన్ను స్టార్‌ని చేయడానికి ఆయనా చిత్రం తీయలేదే! ఆ చిత్రంలో నటించినందున నాకూ పేరొచ్చింది. కాదనలేను. ఆయన చాలా గొప్ప డైరెక్టరే. ఏ డైరెక్టరూ ఎవర్నీ పెద్దస్టారు చేయలేరు. అంచేత నేనెవరైనా కృతజ్ఞత చెప్పుకోవలసి వస్తే ఆ అదృష్ట దేవతకే. హేమమాలిని మేనకోడల్నై ఉండీ, నేను సినిమా రంగంలో ప్రవేశించడానికి అంతకు ముందు ఎంత కష్టపడ్డానో తెలుసా? ఎన్ని నిరాశలు..... ఎన్ని నిస్పృహలు.... కొందరు దర్శక నిర్మాతల ప్రవర్తన నాకు నచ్చలేదు. అటువంటి దొడ్డిదారి ఛాన్సులు అక్కర్లేదని నిరాకరించాను. ఇటీవల ఓ దర్శకుడు నన్ను సెక్సీగా నటించాలని కోరాడు. నేను సిద్ధమే. కాని, నాకంతటి ఒంపు సొంపులు లేవు. నేను సెక్సీగా నటిస్తే మీ చిత్రాన్ని ఎవ్వరూ చూడరు అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పేశా! నిజం చెప్పడంలో తప్పేముంది?" అంది మధుబాల. సినిమా పరిశ్రమలో 'కృతజ్ఞత' అనే మాటకు విలువలేదు. మధుబాల వెలిబుచ్చిన అభిప్రాయాన్ని దర్శక నిర్మాతలు ఈసడించినా మణిరత్నం మాత్రం ఏమాత్రం పట్టించుకోడు. ఆయన జెంటిల్‌మన్.


**ఇల్లు అమ్మబడును**

అయ్యప్ప స్వామి దేవాలయమునకు పడమరగా తల్పగిరి కాలనీ ప్లాటు నెం. 453 లోని 33 1/3 అంకణముల స్థలములో 18 అంకణముల మిద్దె రెండు పోర్షన్లు గలది (మొజాయిక్ ఫ్లోరింగు) ఇంటికి పడమర మరియు ఉత్తరము వైపు రోడ్డు వున్నది. అమ్మబడును.

వివరములకు పి. శ్రీనివాసులు
27/110, రవిన్యూ కాలనీ
ఎకె నగరు - నెల్లూరు - 4. ఫోన్ నెం.: 28872



**శుభాకాంక్షలు**

1.3.1994 తేదిన స్వర్ణోత్సవం జరుపుకుంటున్న

మద్రాసు ఇండస్ట్రియల్ కెమికల్ ఏజెన్సీస్

No. 4, 2nd Line Beach, Madras - 600 001.

వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

- దొడ్ల సుకుమార్ రెడ్డి, గూడూరు



CROWN-TV




ఆథరైజ్డ్ సేల్స్ & సర్వీస్ డీలర్స్:

శ్రీనివాస సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫో.న: 25428

# కొత్వాల్ చావిడి

(4 పేజీ కొరవ)

| జనాభా దశకము | పురుషులు | స్త్రీలు | మొత్తము |
|---|---|---|---|
| 1871 - 1881 | 4147 | 3902 | 8049 |
| 1881 - 1891 | 4388 | 3564 | 7952 |
| 1891 - 1901 | 4164 | 3364 | 7528 |
| 1901 - 1911 | 4424 | 3170 | 7594 |

(మూలం: మదరాసు ప్రెసిడెన్సీ జనాభా లెక్కలు. 1881 - 1911 జన్మ స్థల పట్టికలు)

ఆ దశకంలో వెళ్లి తిరిగి అదే దశకంలో చెన్నపురిని వదిలి వెళ్లిన వారు. జనాభా లెక్కల సమయంలో అక్కడ లేని వారు ఈ గణాంకాలలో చేరలేదు. అట్లే నెల్లూరు సీమ నుంచి వెళ్లి వేరే ప్రదేశాలలో కొంత కాలం పాటు నివశించి తర్వాత చెన్నపురికి చేరిన వారు కూడా కొందరి పట్టికలలో చేరక పోవచ్చు. ఆ సమయాన 'మేమిచ్చట స్థిర నివాసులమని' కొందరు చెప్పుకొని ఉండక పోవచ్చు. జన్మస్థలం మీద గల వీరని ప్రేమాభిమానమే ఇందుకు కారణం. అయితే ఏ కోణం నుంచి చూసినా మళ్లీ నెల్లూరు సీమ నుంచి చెన్నపురికి వలస వచ్చిన వారి వాస్తవ సంఖ్య ఇంతకు మించే వుంది కాని తక్కువేమీ లేదు. చెన్నపురానికి ఎడతెరపి లేక వలస వచ్చే వారి మొత్తం సంఖ్యతో పోలిస్తే నెల్లూరీయుల సంఖ్య స్వల్ప మనిపిస్తుంది. వీరి శాతం 4 నుంచి 6 వరకే. అయితే జనాభా లెక్కలలో నమోదు కాని వారిని గూర్చి వివరించలేము. (పట్టిక 3 చూడుము).

పట్టిక 3 : చెన్నపురికి శాశ్వతంగా వలస వచ్చిన వారిలో నెల్లూరీయుల శాతం

| జనాభా సం.ము | మొత్తం వలసీయులు చెన్నపురికి | నెల్లూరీయులు సంఖ్య | శాతం |
|---|---|---|---|
| 1891 | 1,27,172 | 7,952 | 6.25 |
| 1901 | 1,60,623 | 7,528 | 4.69 |
| 1911 | 1,73,344 | 7,594 | 4.38 |

1881 - 1981 మధ్య వంద సంవత్సరాలలో చెన్నపురి జనాభాలో దాదాపు మూడో వంతు వలస వచ్చిన వారే. వారికి చెన్నపురి చేరిన తర్వాత కలిగిన సంతానాన్ని ఈ లెక్కలలో చేర్చలేదు. ఈ వలసీయుల శాతం చెన్నపురిలో 1881 - 1891 దశకంలో 28% ఉండగా క్రమేపి పెరిగి అది 1971 - 1981 లో దాదాపు 40% వరకు చేరుకొన్నది. అయినా ఇదే కాలంలో నెల్లూరు నుంచి వచ్చి చెన్నపురిలో స్థిరపడే వారి సంఖ్య క్రమేపి తగ్గి పోయింది. 1953 సం.లో ఆంధ్ర రాష్ట్ర విభజన. తర్వాత దినాలలో క్రమేపి క్షీణించిన ఉద్యోగావకాశాలు నెల్లూరీయుల పైనే గాక చెన్నపురిలో స్థిరపడిన తెలుగు వారందరి మీద కూడా కొంత దుష్ప్రభావాన్ని కలిగించాయి.

1921 మొదలు కొని ఈనాటి (1994) వరకు ఎంత మంది నెల్లూరీయులు చెన్నపురిలో స్థిరనివాస మేర్పరచుకొన్నారు? రాష్ట్ర విభజన తర్వాత ఎంత మంది స్థిరనివాసులు చెన్నపురిని వీడి యితర ప్రాంతాలకు - ముఖ్యంగా కర్నూలు, హైదరాబాదులకు - వెళ్లారు? ఎంత మంది నెల్లూరు జిల్లాకు తిరిగి వచ్చారు? అనే వివరాలను గూర్చిన ప్రభుత్వపు లెక్కలు శూన్యం. నెల్లూరీయులు 1921 లో చెన్నపురిలో వరివిగా వుండినారని 1911 - 1921 దశకం కంటే 1921 - 1931 దశకంలో ఎక్కువ మంది నెల్లూరీయులు చెన్నపురికి చేరారని 1931 వ సం.లో చెన్న రాష్ట్ర జనాభా లెక్కల కమీషనరైన ఈట్స్ పేర్కొన్నారు. తదుపరి 1941 లోను 1951 లోను సేకరించిన జనాభా లెక్కలలో ఇటువంటి వలస లెక్కలు లేవు. కాబట్టి ప్రత్యమ్నాయపు ప్రైవేటు ఆధారాలను పరిశీలిస్తే కొంత ఆచూకి తెలిసింది. 1931 - 1951 మధ్య కాలంలో చెన్నపురికి చేరిన నెల్లూరీయుల సంఖ్య పెరుగుతూ వచ్చినా, ఆ తర్వాత చాలా వరకు తగ్గింది. అయితే 1969 - 71 సం.లో కొంత హెచ్చింది. దీనికి కొంత వరకు కారణం తెలంగాణా, ఆంధ్ర ఉద్యమాలని చెప్పవచ్చు. తర్వాత ఈనాటి (1994) వరకు చెన్నపురిలోకి స్థిర నివాసమూర్థమై వచ్చే నెల్లూరీయుల సంఖ్య బాగా తగ్గుముఖమే. 1970 మొదలు ఇప్పటి దాకా నేను స్వయంగా చెన్నపురిలో సేకరించిన వివరాలు ఇందుకు కొంత వరకు తోడ్పడ్డాయి. ఇవంతా శాస్త్రీయ పద్ధతిలో సేకరించిన ఖచ్చితమైన గణాంకాలు కాకపోయినా, కేవలం కాకుల లెక్కలు మాత్రం కాదు. పొరపాట్లుంటే అసలు సంఖ్య కంటే సేకరింప గల్గినవి తక్కువగా వుంటాయి గాని ఎక్కువగా మాత్రం వుండనే వుండవు. •

గత మూడున్నర శతాబ్దాల చెన్నపురి చరిత్రలో ఘనత కెక్కిన కొన్ని కుటుంబాలు, వారు స్థాపించిన సంస్థలు, కట్టించిన భవనాలు ఆలయాలు కొన్నింటిని మచ్చుకు మాత్రం ఉదహరించు కోవచ్చు. ఇవి ప్రస్తుతం పూర్తిగా నెల్లూరీయులకు పరిమితం కాక పోయినా వీరి ఆధిక్యత మాత్రం బహుళంగా గోచరం. చెన్నపురిలో మూడు శతాబ్దాలుగా వాసికెక్కిన కూరగాయలు మార్కెటు (విపణి) కొత్వాల సావిడిని క్రీ.శ. 1720 వ సం.లో కోళ్ల అనే ఇంటి పేరుగల వైశ్యులు నగర కూరగాయల వ్యాపారుల సౌలభ్య సౌకర్యార్థమై దానం చేసారు. అంతకు ముందు ఆ చుట్టు ప్రక్కల పరిసరాలలో కోళ్ల వారు కూరగాయల తోటలు పెంచడమే గాక, కొన్నాళ్లు బయటి గ్రామాల నుంచి వచ్చిన కూరగాయలను అక్కడ విక్రయించి వుండడం చేత ఆ ప్రాంతానికి కోళ్ల వారి కూరగాయల తోట మరియు కోళ్ళ వారి కూరగాయల మార్కెట్టు అనే సహజమైన పేరు వచ్చింది. ఎలంబేరు క్రింది పొలాలు, దాని కాలువ క్రింద తోటలుగా మారి, క్రమేపి తోట సహజ విపణిగా రూపొంది అదే ప్రస్తుతపు కిక్కిరిసిన దుకాణాల సముదాయంగా కొంత భాగం కొత్వాల్ సావిడి మార్కెట్‌గా తక్కిన భాగం మారిన కాలక్రమ రూపాలను చరిత్ర తెలుపుతూంది. ఇప్పటికిని కొత్వాల్ సావిడిని కోళ్ల వారి కుటుంబపు ధర్మకర్తలే నిర్వహిస్తున్నట్లు ఆదియప్ప నాయకన్ వీధిలోని కోళ్ల ముత్తరామ శెట్టి సంతతి వారు తెలిపారు.

ఇంకా వుంది.

## సినిమా

(11 పేజీ కొరవ)

విషయం ఇంతకుముందే "జమీన్‌రైతు" తెలిపింది. కొత్తగా సుమన్ పత్రిక వెలువడనున్నది! హీరోల కోసం ప్రత్యేకంగా పత్రికలు వెలువరించడం తమిళంలో మొదలైంది. అదిప్పుడు తెలుగులోకి కూడా పాకింది. రేపు బాబూమోహన్ ప్రత్యేక సంచిక వెలువడినా మనం ఆశ్చర్య పోనక్కరలేదు. ఐతే, ఇటువంటి పత్రికలు అభిమానుల కోసం అవసరమని కొందరి వాదన. ఎవరి వెర్రి వాళ్లకు ఆనందం!


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సిల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్‌సిల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స తయారీదారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పనిచేస్తుంది, దీర్ఘకాలం మన్నుతుంది.




ప్రపంచ ప్రసిద్ధి చెందిన జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి సాంకేతిక విధానంతో తయారు చేయబడింది.

నిప్పో

అందరూ కలసి ఆనందిస్తూ చూడదగ్గ సినిమా

# బంగారు కుటుంబం

చిత్రసమీక్ష

అల్లూరు రహీం

సకుటుంబ సపరివార సమేతంగా చూడతగ్గ చిత్రాలు కరువైన ఈరోజుల్లో అందరూ కలసి హాయిగా ఎంజాయ్ చేస్తూ చూడతగ్గ సినిమా- నటుడు కైకాల సత్యనారాయణ తీసిన బంగారు కుటుంబం. దర్శకుడు దాసరి నారాయణరావు అని ప్రేక్షకులు భయపడాల్సిన పనిలేదు. పూర్వపు రోజుల్లో ఒక వెలుగు వెలిగిన ఈ దర్శకుడు మళ్లీ వాస్తవ ధోరణులను అలవర్చుకోను ప్రయత్నిస్తున్నారు. దీనికి వుదాహరణ చిత్రానికి మాటలు, పాటలు వేరే వాళ్లు వ్రాయడమే. దాసరి మార్కు అతి సన్నివేశాలు లేవు; పాత్రలు నేల విడచి సాము గారడీ చేయలేదు. పాత్రకు తగ్గ నటుల ఎంపిక చిత్రానికి ప్రాణం పోసింది. వుమ్మడి కుటుంబాలలోని సమస్యల ఇతి వృత్తంతో సాగే కథ పాతదే అయినా కథనం బాగుంది. అయితే ఒకటీ, రెండు పొరపాట్లు వున్నాయి. దర్శకత్వం నెరపడంతో పాటు ఒక ప్రధాన పాత్ర పోషించిన దాసరి నారాయణరావు కోట్ల వ్యాపారం చేసే క్షణం తీరిక లేని ఆసామి. కాని ఆయన ఎల్లప్పుడూ వ్యాపారం మాని బంగారు కుటుంబంలోని సమస్యల పరిష్కారానికి అంకితం కావడం అతిగా వుంది. అదే విధంగా కుటుంబ పరిస్థితులను చక్కదిద్దను భర్త తీసుకొన్న నిర్ణయాన్ని సహృదయంతో హర్షించక అలిగి భార్య కొడుకుల వద్దకు వెళ్లడం వారి దాంపత్య అన్యోన్యతను ప్రశ్నిస్తుంది.

నమ్మకానికి మారుపేరుగా బట్టల వ్యాపారం చేస్తుండే శ్రీనివాసరావు(అక్కినేని నాగేశ్వరరావు) కు తగ్గభార్య సావిత్రి (జయసుధ). వీరి సంతానమే సూర్యం (విక్రమ్), కుమార్ (రాజ్‌కుమార్), హరి (హరీష్), ఎవరి పనులు వాళ్లు చేసుకొని పోతుండంతో బంగారు కుటుంబంలా విరాజిల్లుతుంటుంది. కొడుకులకు పెళ్లిళ్లు కావడంతో కృష్ణవేణి (యమున), గౌతమి (రాజీవి), పుష్ప (రంభ) కోడళ్లుగా వస్తారు. అన్యోన్యంగా సాగుతున్న వుమ్మడి కుటుంబంలో పిల్లలవల్ల పెరిగిన కలతలు పెద్దవై ఈర్ష్య ను పెంచుతాయి. ఈ విషయం గ్రహించిన శ్రీనివాసరావు కొడుకుల చేత వేరు కాపురాలు పెట్టించాలని సంకల్పించినా సావిత్రి ససేమిరా ఒప్పుకోదు. ■ సమయంలో మొదలియార్ (దాసరినారాయణరావు) కు తాను అప్పుపడి నందున ఇంటిని రాసిస్తూ కొడుకులను సంతకాలు పెట్టమని అడగడం, వాళ్లు ఒప్పుకోక పోవడంతో తాను కష్టపడి సంపాదించుకున్న ఆస్థి అని ఇంట్లోనుండి వాళ్లను వెళ్లమని కోరడం జరుగుతుంది. బయటకు పోయినా స్వంతకాళ్ల మీద కొడుకులు నిలబడను వెనుక నుండి శ్రీనివాసరావు సహాయం చేయడంతో వాళ్లంతా హాయిగా బ్రతుకుతుంటారు. వేరు కాపురాల వల్ల మళ్లీ అన్నా దమ్ముల మధ్య అనుబంధాలు పెరిగినా, తండ్రి సహాయ పడలేదని ఆయనను ద్వేషిస్తుంటారు. కొడుకులు వేరు పోవడం కోసం భర్త అప్పు నాటకం ఆడారని సావిత్రి భావించి అలిగి పెద్దకొడుకును చేరుతుంది. తనను అందరూ అర్థం చేసుకోవడంతోపాటు తాను తీసుకున్న నిర్ణయాన్ని హర్షించేలా చేయడంలో శ్రీనివాసరావు విజయం సాధించడంతో చిత్రం ముగుస్తుంది.

వుమ్మడి కుటుంబాలు మనలేవని దూరంగా వుండి పండుగలకో పబ్బాలకో కలవడం మంచిదని చిత్రం చివరకు నీతి చెబుతుంది. ఈనాటి రోజుల్లో ఈ పద్ధతే అత్యుత్తమమని చెప్పవచ్చు.




విజయేంద్ర ప్రసాద్ రాసిన కథకు తోటపల్లి మధు మాటలు చక్కగా సరిపోయాయి. ముఖ్యంగా దాసరి నారాయణరావు పాత్రకు మాటలు మించి పోకుండా కట్టడి విధించడంతో ప్రేక్షకులు వూపిరి పీల్చుకున్నారు. తమిళ యాసలో దాసరి తన పాత్రను మెప్పించారు. వేటూరి రాసిన పాటల్లో అమ్మంటే ప్రేమకు రూపం పాట మళ్లీ మళ్లీ వినాలనిపిస్తుంది. కోకారైకా తాకిచేట పాటలో రాజ్‌కోటి వివిధ చిత్రాల ట్యూనింగ్స్ వాడు కొన్నారు. నటీ మణులు యమున, రాజీవి అందాలను సంసార పక్షంగానే చూపాడు దర్శకుడు ఈపాటలో. మిగతా పాటల్లో హరీష్, రంభ యువ జంట దుమ్ము ఎగిసేలా ఎగిరారు. సత్యనారాయణ అయన భార్యలు వై.విజయ, డిస్కో శాంతి, శిష్యుడు బాబుమోహన్ పై చిత్రీకరించిన వివిధ పాటలు చరణాలు సవ్యంగా వింపుతాయి. సత్యనారాయణ పాటల మేనరిజం కూడా బాగుంది. ఎ.ఎన్.ఆర్ పుత్ర రత్నాలుగా నటించిన విక్రమ్, హరీష్ హుషారుగా నటిస్తే చిరంజీవి పోలికలతో వుండే రాజ్‌కుమార్ నటన అదో మూసలో కనిపిస్తారు. కోడళ్లలో దర్పం ప్రదర్శించేదానిగా రాజీవి అతికినట్లు సరిపోయింది. యమున సన్నిబడింది. రంభ స్వతహాగా అందగత్తె; అమెకు చేసే కేక్ మేకప్ ఛండాలంగా వుంటుంది. ఇక మిగిలిన నటుల్లో అక్కినేని నాగేశ్వరరావు కు ఇటువంటి పాత్రలు కొట్టినపిండి. జయసుధ కుహానటునికి సరి జోడనిపించింది. ఇటువంటి చిత్రాన్ని కుటుంబ సమేతంగా తరలివెళ్లి మళ్లీ మళ్లీ చక్కని చిత్రాలు వచ్చేలా చూడటం ప్రేక్షకుల బాధ్యత.

☆ ఉత్తరక్రియలు ☆

మా తల్లి

పోలంరెడ్డి కోటమ్మ గారు



17.2.94 తేది గురువారం ఉదయం 8.10 గంటలకు స్వర్గస్తురాలైనది.
ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు
3.3.94 తేది పెద్దకర్మ

లేగుంటపాడులో, మా స్వగృహాముస జరుపబడును.
బంధుమిత్రులు తెలియ గోరుతాము.

కుమారులు - కోడళ్లు:
చంద్రశేఖర రెడ్డి - సుశీలమ్మ
రమణారెడ్డి - బుజ్జమ్మ
వెంకట కృష్ణారెడ్డి - బుజ్జమ్మ
(P.V.K. Reddy, Contractor)

కుమార్తెలు - అల్లుళ్లు:
పెళ్లకూరు కాంతమ్మ -
వేలూరు వజ్రావతమ్మ - రామసుబ్బారెడ్డి

మనుమలు:
పి. శ్రీనివాసులు రెడ్డి, పి. వేణుగోపాల రెడ్డి, పి. వెంకట సుబ్బారెడ్డి, పి. పుల్లారెడ్డి, వి. శ్రీనివాసులు రెడ్డి, వి. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, వి. రాజశేఖర రెడ్డి

మనుమరాండ్రు:
సరోజన, విజయలక్ష్మి, దేవసేన, శైలజ, సునీత, సుశీల, పద్మావతి, రాజేశ్వరి

ముని మనుమలు:
శ్రీనివాస్, సతీష్, శ్రీకాంత్, సుధీర్, వినయ్, ప్రజీత్

ముని మనుమరాండ్రు:
విజయ, శారద, కామేశ్వరి, ఉమామహేశ్వరి, శ్రీవాణి, సుప్రజ, విజయలక్ష్మి, హేమలత, కావ్య, బేబి లక్ష్మి మానస, లక్ష్మి మౌనిక, సాహితి, దివ్య, కామాక్షి, మౌనిక.

# *Invitation*

# THE ALLIED INDUSTRIAL DISTRIBUTORS LTD.
# MADRAS INDUSTRIAL CHEMICAL AGENCIES

*Solicit you to grace the auspicious*

## GOLDEN JUBILEE CELEBRATIONS

*Of our Company on Tuesday, the 1st March 1994, at 5.30 P.M.*
*at EM EL EM Kalyana Mandapam,*
*Mahalingapuram, Madras - 600 034.*

**Hon'ble Justice S. NATARAJAN** (Retd.)
(Supreme Court)
will inaugurate

**Dr. PRATAP C. REDDY**
Chairman, Apollo Hospital
will preside

**SRI N. KASI VISWANATHAN**
President, Southern India Chamber of Commerce & Industry

**SRI PELLAKURU RAMACHANDRA REDDY**
Chairman, IFFCO

**SRI R.V. RAMANI**
Chairman, Asian Peroxides Ltd.

**SRI E.S. REDDY**
Asst. Secretary - General, United Nations (Retd.)

will participate

**T. SEETHARATNAMMA**

**E.S. REDDY**
**E. JANARDHANA KRISHNA REDDY**

**E.A. PADMANABHA REDDY**

**DINNER : 8.00 P.M.**

## FELICITATIONS FROM

Sri C.A. DOSHI, Chairman, Amritlal Chemaux Ltd., Bombay
Sri JAYANT R. DHOTE, Managing Director, Alta Laboratories Ltd., Bombay
Sri B.A. RANE, Director, Hickson & Dadajee Ltd., Bombay
Sri S. SUBRAMANIYAM, Chief Executive, Chemicals & Plastics India Ltd., Madras
Sri O.P. BHARGAVA, Ammonia Supply Co , New Delhi
Dr P.S. SANTHANAM, General Manager, Colour-Chem Ltd., Bombay
Sri J.S. MEHTA, President, Federation of All India Dyes & Chemicals Merchant's Associations.
Sri P.R. VISWANATHAN, Partner, Ramnath & Co., Madras
Sri HARANATHA GUPTA, Partner, Sri Balaha Chemical Agencies, Madras.
Dr. H.G.V. REDDY, I.A.S (Retd.) Former Chairman, Bangalore Development Authority
Sri B. VISWANATHA REDDY, Managing Director, The B.N.K. Press Private Ltd., Madras

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,